



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మార్చి 9, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-


## ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడాన్ని నేను వ్యతిరేకిస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు: హరీశ్‌రావు



ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుండటం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తన ప్రసంగాన్ని తప్పు అర్థం వచ్చేలా ప్రచురించిన మీడియా సంస్థకు రిజాయిండర్ పంపించి, వార్తను సరిచేయించడం జరిగిందన్నారు. అయినా కొందరు కావాలని ఉద్యోగులను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు.ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామనే ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదేపదే నిలదీస్తూ వస్తున్నానని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగుల పక్షాన గొంతెత్తానన్నారు. ఎల్లప్పుడూ ఉద్యోగుల హక్కుల కోసం అండగా నిలిచే తనపై కొందరు కావాలని చేస్తోన్న దుష్ప్రచారాన్ని ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఈ సందర్భంగా తాను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని... ఉద్యోగులకు సంబంధించి నాలుగు కరవు భత్యాలు విడుదల చేయాలన్నారు.

## సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ రైలు రద్దు



సికింద్రాబాద్/ విశాఖపట్నం: ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి అందించింది. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య రాకపోకలు సాగించే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నేడు రద్దయినట్లు తెలిపింది. విశాఖ పట్నం-సికింద్రాబాద్ వందే భారత్ రైలుతోపాటు మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ విశాఖ పట్నం వందే భారత్ రైలు కూడా రద్దు చేసినట్లు పేర్కొంది. రేక్‌ల సమస్య వల్ల రైలును క్యాన్సల్ చేసినట్లు అధికారులువ వెల్లడించారు. అయితే ప్రత్యామ్నాయంగా ప్రయాణికుల సౌకర్యం కోసం అధికారులు ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. ఇది మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుందని, రాత్రి 11.30 గంటలకు విశాఖకు చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు. ఈ రైలుకు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో హాల్టింగ్ ఉంది. వరంగల్, ఖమ్మంలో ఒక్క నిమిషం.. రాజమండ్రి, సామర్లకోటలో రెండు నిమిషాలు.. విజయవాడ స్టేషన్‌లో ఐదు నిమిషాలు ఈ రైలు ఆగుతుంది. ప్రయాణీకులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు కోరారు. మరోవైపు ఇలా అనూహ్యం, రైలురద్దయినట్లు ప్రకటించడం సరైనది కాదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



## 4 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న 39 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కాంగ్రెస్ హైకమాండ్ విడుదల చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి పోటీ చేసే నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. జహీరాబాద్, నల్లగొండ, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే. కాగా మహబూబ్‌నగర్ నుంచి వంశీచంద్‌రెడ్డి, జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, నల్లగొండ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ పోటీ చేయనున్నారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో లోక్‌సభ స్థానాలు కేటాయిస్తామంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ అధిష్టానం.. ప్రస్తుతం ప్రకటించిన నలుగురు అభ్యర్థులకు తొలి జాబితాలోనే చోటు కల్పించింది.




- ఇక్కడి నుంచి మెట్రోను ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేస్తాం
- చంచల్‌గూడ జైలు స్థలంలో స్కూల్, కాలేజీ.. మూసీ నదిని సుందరీకరిస్తాం
- మజ్లిస్‌తో కలసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తానన్న సీఎం
- పాతబస్తీకి మెట్రో సంతోషకరం: అసదుద్దీన్

## పాతబస్తీపై ఫోకస్!

**2050 విజన్‌తో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం..**

**ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ**

**పాతబస్తీ మెట్రో రైల్ నిర్మాణ పనుల శంకుస్థాపనలో సీఎం రేవంత్**

చాంద్రాయణగుట్ట (హైదరాబాద్): హైదరాబాద్ మహా నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, పాతబస్తీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెడతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2050 విజన్‌తో పాతబస్తీ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఎంఐఎం పార్టీతో కలిసి పనిచేస్తామని చెప్పారు. శుక్రవారం పాతబస్తీ మెట్రోరైల్ నిర్మాణ పనులకు ఫలక్‌నుమా ఫారూక్‌నగర్‌లో సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే.. "హైదరాబాద్‌లో రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ చేపట్టాం. హైదరాబాద్‌లో పూర్తిస్థాయిలో మెట్రోరైల్ విస్తరిస్తే సామాన్య ప్రజలకు వెసులుబాటుగా ఉంటుంది. 2050 విజన్‌తో పాతబస్తీ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. అందరూ ఈ ప్రాంతాన్ని ఓల్డ్ సిటీ అని చిన్నచూపు చూస్తుంటారు. కానీ ఈ ప్రాంతమే ఒరిజినల్ సిటీ. ఓల్డ్ సిటీపై నాకు అవగాహన ఉంది. మా ఊరు(కల్వకుర్తి)కు చాంద్రాయణగుట్ట, సంతోష్నగర్ మీదుగానే వెళతాం. పాతబస్తీలో రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ అసదుద్దీన్ కోరిన వెంటనే రూ.200 కోట్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లో ఎక్కడెక్కడో మెట్రోరైల్‌ను ప్లాన్ చేసిన గత పాలకులు పాతబస్తీ మెట్రోను విస్మరించారు. మేం నాగోల్ నుంచి ఎల్‌బీనగర్‌కు, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, పి-7 రోడ్డు మీదుగా ఎయిర్‌పోర్టుకు మెట్రోను అనుసంధానం చేస్తాం. దీంతోపాటు రాజేంద్రనగర్‌లో నిర్మించనున్న హైకోర్టు వరకు, రాయదుర్గం-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మియాపూర్ - ఆర్సీపురం వరకు మెట్రోను విస్తరిస్తాం. మీరాలం ట్యాంక్ వద్ద రూ.363 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం.



## ఆగస్టు నుంచి ట్రైబల్ వర్సిటీలో క్లాసులు

**సమ్మక్క- సారక్క ట్రైబల్ యూనివర్సిటీ**

**క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

ములుగు, రాయదుర్గం: సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీలో తొలి ఏడాది బీఏ (ఇంగ్లిష్), బీఏ (సోషల్ సైన్స్) కోర్సులను ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ములుగు జిల్లా జాకారం సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం ఆయన.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్క, ఎంపీ మాలోత్ కవితతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, అటవీశాఖ అభ్యంతరాలతో మధ్యలోనే నిలిచిన 50 ఎకరాల స్థలాన్ని త్వరితగతిన అప్పగించినట్లయితే పీఎం మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గిరిజన యూనివర్సిటీకి భూమి పూజ చేసుకుందామని అన్నారు. ఇప్పటివరకు వివిధ కారణాలతో ఆ లస్యమైనప్పటికీ 337 ఎకరాలను రాష్ట్రం కేటాయించిందని చెప్పారు. అన్ని రకాల క్లియరెన్స్ వస్తే కాంపౌండ్ వాల్, డీపీఆర్, టెండర్ ప్రక్రియలను ప్రారంభిస్తామని తెలిపారు. ట్రైబల్ యూనివర్సిటీ గిరిజన యువతలో గేమ్ చేంజర్‌గా మారనుందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## చిరుధాన్యాలతో పరమేశ్వరుడి ప్రతిరూపం



భక్త జనాన్ని ఆకట్టుకున్న శంభో శంకరుడి నిలువెత్తు విగ్రహం
ఓ చిత్రకారుడు వినూత్న ప్రయోగం
విశాఖ తీరాన శివరాత్రి పర్వదినాన పులకించిన భక్తజన కోటి

2




2

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్
## ఇక ఏటా జాబ్ క్యాలెండర్

## కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం

**ఐఐటీ మద్రాస్**

**అంట్రపెన్యురల్ ఫెస్టివల్‌లో స్పీచ్**



2

# చిరుధాన్యాలతో పరమేశ్వరుడి ప్రతిరూపం

## భక్త జనాన్ని ఆకట్టుకున్న శంభో శంకరుడి నిలువెత్తు విగ్రహం

## ఓ చిత్రకారుడు వినూత్న ప్రయోగం

## విశాఖ తీరాన శివరాత్రి పర్వదినాన పులకించిన భక్తజన కోటి



విశాఖపట్నం, వార్త మిర్రర్ : మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఇటువంటి పర్వదినాన్ని వినూత్నంగా నిర్వహించారు విశాఖ నగరానికి చెందిన చిత్రకారుడు మొకా విజయ్ కుమార్. మిల్లెట్స్ ఉపయోగించి పరమేశ్వరుని ప్రతిరూపాన్ని తీర్చిదిద్దారు. సహజత్వం తినిక్ సలాడుతూ త్రిశూలధారియైన పరమేశ్వరుని రూపాన్ని కళ్ళ ముందు ఆవిష్కరించారు. 3 అడుగుల పొడవు,2 అడుగుల వెడల్పుతో ఈ చిత్రాన్ని దాదాపు పది రోజులు శ్రమించి తీర్చిదిద్దారు. కేవలం చిరుధాన్యాలను మాత్రమే ఉపయోగించి ఈ చిత్రాన్ని తయారు చేయడం ఎంతో ప్రత్యేకం. ప్రజలలో చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించడం, వాటిని తినడం వల్ల కలిగే లాభాలను వివరించడం ప్రజలను జాగృతం చేయడంలో భాగంగా కళకు ఒక సామాజిక సందేశాన్ని జోడిస్తూ విజయ్ కుమార్ విభిన్న ప్రముఖ దినోత్సవాలను, పండుగలను పురస్కరించుకొని ఇటువంటి సందర్భోచిత చిత్రాలను చిరుధాన్యాలను ఉపయోగించి తయారు చేస్తున్నారు.



## మరకత శివాలయంలో దయాకర్ స్వామి ఆశీస్సులు తీసుకుంటున్న చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శంకర్‌పల్లి: మార్చి 08: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి సాయిశివ మాజీ ఎంపీ కి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి మాజీ ఎంపీకి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మాజీ ఎంపీ.. దయాకర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. మండల, మున్సిపల్ బిజెపి నాయకులు, ఆలయ చైర్మన్ సదానందం గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## యాదవులంతా ఐక్యంగా ముందుకు సాగాలి

## రంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు, మీర్పేట కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్





బాలాపూర్, వార్త మిర్రర్ : అఖిల భారత యాదవ మహాసభ సంఘం కందుకూరు మండల శాఖఆధ్వర్యంలో జరిగిన 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కందుకూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు పసుపుల పరపర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షులు, అమీర్పేట కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కందుకూరు మండల పోలీస్ స్టేషన్ సిఐ , ఎస్ఐ మహేశ్వరం నియోజకవర్గం అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్ , రావిర్యాల మాజీ సర్పంచ్ జల్లల లక్ష్మయ్య యాదవ్, , బాలరాజ్ యాదవ్ , రాములు యాదవ్, సుధాకర్ యాదవ్ , యాదవ కుల బాంధవులు, యాదవ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సోదరులందరూ , సమైక్యంగా ఉండి మన యాదవ జాతి అభివృద్ధి కోసం పాటుపడాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు చెప్పారు.



## మహిళా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8 : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులను కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు తాటిపాముల మమతా రవీందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం హోదాలో తొలిసారిగా ఏపీకి రేవంత్.. కాంగ్రెస్ తరుపున ప్రచారం



తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా విశాఖకు వెళ్లనున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చి 11న విశాఖ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. టీడీపీ–బీజేపీ–జనసేన పొత్తులు ఖరారయ్యే అవకాశం ఉండటంతో ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబుపై రేవంత్ ఏం మాట్లాడతారనేదానిపై తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా విశాఖకు వెళ్లనున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చి 11న విశాఖ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. టీడీపీ–బీజేపీ–జనసేన పొత్తులు ఖరారయ్యే అవకాశం ఉండటంతో ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబుపై రేవంత్ ఏం మాట్లాడతారనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏపీ కాంగ్రెస్ తరపున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల, ఏఐసీసీ ఇంఛార్జ్ ఠాక్రే ఆహ్వానం మేరకు రేవంత్ ఏపీలో కాంగ్రెస్ తరపున ప్రచారం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టబోతున్న 3 సభల్లో ఆయన పాల్గొంటారు. తొలి సభ ఈనెల 11న విశాఖలో జరగనుంది. ఈ నెల 11 న ఉదయం భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నాక అక్కడి నుంచి గన్నవరం చేరుకుంటారు. అక్కడనుంచి విశాఖకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. 11న జరిగే సభ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగేది కావడంతో అన్ని సంఘాలనూ కలుపుకుని సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకత్వం యత్నిస్తోంది.వాస్తవానికి కొంతకాలంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ అంశం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ అంశంపై ఏపీలోని ప్రధాన రాజకీయ పక్షాలన్నీ మెతక వైఖరి ప్రదర్శిస్తున్నాయనే విమర్శలు ఉద్యోగ సంఘాల నుంచి వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే కచ్చితంగా ప్రైవేటీకరణ చేస్తారని రాజకీయ పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల వేళ కావడంతో కేంద్ర పెద్దలు సైలంట్‌గా ఉన్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ఈ విషయంపై తమ వైఖరిని బలంగా చెప్పాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఏపీలో బీజేపీని దెబ్బకొట్టడమే కాకుండా.. తాము మద్దతు కూడగట్టుకోవడానికి ఇది అనువైన అంశమని ఏపీ కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది.పదునైన మాటలతో విరుచుకుపడే రేవంత్ విశాఖ ప్రైవేటీకరణ అంశంపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీరును ఎండగట్టే అవకాశం ఉంది. ఆదిలాబాద్ టూర్‌లో రేవంత్ ప్రధాని మోదీని పెద్దన్న అని పిలిచినా విశాఖ సభలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై విమర్శలు గుప్పించే అవకాశం ఉంది. మరోవైపు టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తులు ఖరారయ్యే అవకాశం ఉండటంతో ప్రైవేటీకరణ అంశంలో చంద్రబాబుపై రేవంత్ ఏం మాట్లాడతారనేది ఆసక్తికరంగా మారింది. గతంలో టీడీపీలో అవకాశమిచ్చిన రాజకీయ గురువు చంద్రబాబుపై రేవంత్ ఏం మాట్లాడతారనే విషయంపై అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.



# చేవెళ్ల ఎంపీ సీటు బిజెపిదే


## బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## విశ్వేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య నాయకులు , కార్పొరేటర్ల సమావేశము మున్సిపల్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ లో బిజెపి దే విజయం అన్నారు. ప్రదాని మోడీ దేశ్ ప్రజలకు చేసిన సంక్షేమ ఫలాలే బిజెపి ని గెలిపిస్తాయన్నారు. ఈ సందర్భం గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మెన్, కొలన్ శంకర్ రెడ్డి, బిజెపి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత కొండా విశ్వేశ్వర్ రెడ్డి తొలిసారిగా బడంగ్ పేట మున్సిపాలిటీకి విచ్చేసిన సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమములో బిజెపిఅసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాముల యాదవ్ , నాయకులు దేవేందర్ రెడ్డి , కార్పోరేటర్లు, టీ శ్రీదర్ రెడ్డీ , దడిగా శంకర్ , లక్ష్మ రెద్ది, శ్రీశైలం చారి , వీరకర్ణ రెడ్డి , శ్రీకాంత్ గౌడ్, బిజెపి నేతలు వేణుగౌడ్ శూరకర్ణ రెడ్డి , గడం వెంకటేశ్, కొంతం సంపత్ రెడ్డి ప్రభాకరరెడ్డి , ఏనుగు రాంరెడ్డి , రామకృష్ణరెడ్డీ , రవి, కళ్లెం లక్ష్మా రెడ్డి శివ రెడ్డి జే ప్రభాకర్ , నాగార్జున , మంగపాతి , జంగారెడ్డి బీజేపీశ్రేణులు పాల్గొన్నారు.

# ఒక్క రోజులో హైదరాబాద్ మొత్తం చుట్టేయాలా.? మీ కోసమే ఈ టూర్ ప్యాకేజీ

ఇలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ఓ మంచి ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్‌లో ఉన్న పలు పర్యాటక ప్రదేశాలు కవర్ అయ్యేలా ఈ టూర్ ప్యాకేజీనీ తెలంగాణ టూరిజం ఆపరేట్ చేస్తుంది. హైదరాబాద్ సిటీ టూర్ పేరుతో నిర్వహిస్తున్న ఈ టూర్ ప్యాకేజీలో ఏయే ప్రాంతాలు కవర్ వివరాలు ఎలా ఉన్నాయో.... ఒక్క రోజులో హైదరాబాద్ మొత్తం చుట్టేయాలా.? మీ కోసమే ఈ టూర్ ప్యాకేజీ..హైదరాబాద్ మోస్ట్ హ్యాపెనింగ్ సిటీ. ఐటీ మొదలు పర్యాటకం వరకు ఎన్నో విశేషాలకు నెలవు ఈ పట్టణం. హైదరాబాద్‌ను సందర్శించడానికి దేశ నలుమూలల నుంచి ఆ మాటకొస్తే విదేశీయులు కూడా వస్తుంటారు. హైదరాబాద్‌లో ఎన్నో ప్రత్యేకమైన ప్రదేశాలు, వంటకాలు టూరిస్టులను రా రమ్మంటూ ఆహ్వానిస్తుంటాయి. హైదరాబాద్‌లో ఎన్నో ప్రదేశాలు ఉంటాయి. మరి వాటన్నింటినీ ఒక్కరోజులో చుట్టేసి రావడం కాస్త కష్టంతో కూడుకున్న అంశం. ఇలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ఓ మంచి ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్‌లో ఉన్న పలు పర్యాటక ప్రదేశాలు కవర్ అయ్యేలా ఈ టూర్ ప్యాకేజీనీ తెలంగాణ టూరిజం ఆపరేట్ చేస్తుంది. హైదరాబాద్ సిటీ టూర్ పేరుతో నిర్వహిస్తున్న ఈ టూర్ ప్యాకేజీలో ఏయే ప్రాంతాలు కవర్ అవుతాయి.? ప్యాకేజీ ధర వివరాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. ఈ టూర్ ప్యాకేజీని బుక్ చేసుకోవాలనుకునే వారు తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌లో టికెట్స్ ముందస్తుగానే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్యాకేజీ ధర విషయానికొస్తే నాన్ ఏసీ పెద్దలకు రూ. 380 చిన్నారులకు రూ. 300గా నిర్ణయించారు. ఇక ఏసీ విషయానికొస్తే చిన్నారులకు రూ. 400, పెద్దలకు రూ. 500గా నిర్ణయించారు. భోజనం ఖర్చు పర్యాటకులు సొంతంగా



పెట్టుకోవాల్సి ఉంటుంది. ప్యాకేజీలో కవర్ కాదు.ఇక టూర్ ప్రతీ రోజూ ఉయదం 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఉదయం 7.30 గంటలకు సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులోని యాత్రి నివాస్



## ప్రత్యేక పూజలలో పాల్గొన్న చలమల్ల

సంస్థాన్ నారాయణపురం, వార్త మిర్రర్ : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సమస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పాచిన శివాలయం, కుమ్మరి వాడ శివాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డిలిప్రత్యేక పూజలు నర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య.చిలువేరు నర్సింహ్మా.మాజీఉపసర్పంచ్ మైలారం రాములు.అందెనరేష్ యాదవ్.బైకనినరేందర్ యాదవ్.అంతటి స్వామిగౌడ్.చిలువేరు జున్ను.దోతిలింగస్వామి. రేవనపెల్లి చందయ్య.అంతటి వెంకటేష్. బాకారం శీను. ఏపూరి శివయ్య. చిలువేరు ప్రసాద్. సినియర్ బిట్టు సత్యం. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బూర నర్సయ్య కి గాడ్గే బాబా బుక్ ను బహూకరించిన ఓరుగంటి వెంకటయ్య

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### గాడ్గే బాబా జయంతిని సఫాయి

### కర్మచారి దినోత్సవంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేసిన గోపి రజక

హైదరాబాద్, మార్చ్ 8,( వార్త మిర్రర్ ): మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య. ఈసందర్భంగా గోపి రజక మాట్లాడుతూ తమరికి మొదటి విడత జాబితాలో బీజేపీ పార్టీ తరపున భువనగిరి పార్లమెంట్ సీటు లభించినందుకు శుభాకాంక్షలు.కేంద్ర ప్రభుత్వం ద్వారా ఫిబ్రవరి 23 సంత్ గాడ్గే బాబా మహారాజ్ జయంతిని సఫాయి కర్మచారి దినోత్సవంగా ప్రకటించేటట్లు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.ఆర్ఎస్ఎస్ సామాజిక సమరసతా వేదిక జాతీయ కో ఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్ జీ రచించిన సంత్ గాడ్గే బాబా చరిత్ర పుస్తకాన్ని బూర నర్సయ్య గౌడ్ కి బహూకరించడం జరిగింది.



## సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న జనగామ ఏసిపి

బచ్చన్నపేట వార్త మిర్రర్ మార్చ్ 08:- మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు స్వయం భూ శ్రీ సిద్దేశ్వర స్వామిని జనగామ ఎసిపి దామోదర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శివ పార్వతుల కళ్యాణం అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతుండడంతో వారికి ఇబ్బందులు కలగకుండా చేసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.ఏసీపి వెంట జనగామ నర్మెట్ట సిఐలు రఘుపతి రెడ్డి సాయి రమణ బచ్చన్నపేట ఎస్సై సతీష్ ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు?గోపి రజక

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి




హైదరాబాద్, మార్చి 8(వార్త మిర్రర్ ): అమ్మవై, ఆలివై, లాలివై, పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆదేరువై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరికీ "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ఆధిపత్యం, అణిచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని, సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షిస్తున్నాం. మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన ధీరవనిత క్లారాకి, చదువు మూలమైన తల్లి సావిత్రి భాయి పూలేకి, త్యాగానికి రూపమైన మాతా రమాభాయికి, సేవకు నిలువెత్తు చిహ్నమైన విశ్వమాత మదర్ థెరిస్సాకి, పోరాటానికి సింబల్ ఐనా చాకలి ఐల్లవ్వకి, రుద్రమ్మకి,ఝాన్సీ రాణి సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి, ఇంకా ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికి వందనాలు చేస్తున్నాం.! ఈరంగం ఆ రంగమని కాదు, ఏ రంగమైన ఆఖరికి అంతరిక్షంలో కూడా వేగంగా దూసుకుపోతున్న వీరవనితలందరిని యాదిచేస్తూ అడ్డంకులను అధిరోహిస్తూ, ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిట్లో ఉన్నతంగా ఎదగాలని కోరుతూ శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి తరపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయజేస్తున్నాం.



## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 8మహిళ దినోత్సవమును పురస్కరించుకొని మాలబర్ గోల్డ్అండ్ డైమండ్స్ ఎండీ అహ్మద్ ఆదేశాలమేరకు మహిళా దినోత్సవ వేడుకలను కరీంనగర్ మాలబర్ డైరెక్టర్ శరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం కరీంనగర్ మాలబార్ షో రూమ్ హెడ్ మహమ్మద్ శరీఫ్ మాట్లాడుతూ నారి శక్తి లేనిదే సృష్టి లేదన్నారు. స్త్రీలను గౌరవించినప్పుడే నిజమైన మహిళా సాధికార ఉంటుందని, ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని సూచించారు. మహీళ లు ఎక్కడ కూడా తలవంచకుండా ధైర్యంగా సమాజ సేవలో, అన్ని రంగాల్లో ముందుండాలని,పురుషులతో సమానంగా అన్ని రంగాలలో దూసుకుపోతు మహిళ శక్తి ని చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షో రూమ్ అసిస్టెంట్ డైరెక్టర్ జైనోద్దీన్,మేనేజర్ సోహల్,విక్కీ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

### శివరామ ఆలయానికి పోటెత్తిన భక్తులు

### ఆలయానికి దేవతామూర్తుల పల్లకి బహుకరణ



మునుగోడు మార్చ్ 08( వార్త మిర్రర్ ): మహా శివరాత్రి పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివరామ ఆలయములో వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఉదయం వేకువ జాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి పోటెత్తారు.ఆలయములో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.మండల కేంద్రానికి చెందిన పెరుమాల్ల ప్రమోద్ కుమార్ లావణ్య దంపతులు ఆలయములో దేవతా మూర్తుల పల్లకి ఆలయానికి బహూ కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.. ఎంపీపీ కర్నాటి స్వామి,ఆలయ చైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి నరసింహ గౌడ్, పెరుమాల్ల కృష్ణయ్య,సింగం కృష్ణయ్య,గోలి చెన్నకేశౌల్, యసరాని శ్రీను, శ్రీరామోజు వెంకటాచారి, వెంకన్న ,నర్సింహ ,యాదయ్య,ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమారాచార్యులు ,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకున్న బెజ్జంకి పోలీసులు



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 8 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామంలో మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని బెజ్జంకి పోలీసులు శుక్రవారం పట్టుకోని పోలీస్ స్టేషన్ కి తరలించారు.బెజ్జంకి ఎస్సై మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఈ అనంత సృష్టికి కారణం, ఆది గురువు ఆ శివుడే



విశాఖపట్నం వార్త మిర్రర్ 08-03-24 సుబ్బారామ రెడ్డి గారు లోకానికి అదృష్టాన్ని ప్రసాదించేవాడు శివుడని, శివుడు అంటే శుభప్రదమని మహాశివరాత్రి సందర్భంగా మహాశివరాత్రి నాడు విశాఖపట్నం ఆర్కే బీచ్లో ప్రత్యక్షంగా కోట్లాది శివలింగాలకు భక్తులకు అభిషేకం చేసే అవకాశం కల్పించిన సుబ్బరామిరెడ్డి సేవలు అభినందనీయమన్నారుశివుడు బోళా శంకరుడు అని, భక్తులు కోరిన వెంటనే వరాలను ఇచ్చే మహా దేవుడు అని అంటారు. ఈ అనంత సృష్టికి కారణం, ఆది గురువు ఆ శివుడే. అలాంటి శివునికి శివరాత్రి ఎంతో ఇష్టమైన రోజు అని.. దేశవ్యాప్తంగా ప్రజలు శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటారని అన్నారు. పార్వతీ పార్వతి భగవంతుని ఆశీస్సులు. మనందరిపైన ఉండాలని ఆకాంక్షించారు.. అనంతరం బీచ్ రోడ్డులోని కాళీమాత, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.




## రాబోయే ఎన్నికల్లో ముస్లింలకు అసెంబ్లీ టిక్కెట్ ను కేటాయించాలని ముస్లిం మత పెద్దల డిమాండ్

విశాఖపట్నం వార్త మిర్రర్ 08-03-24 రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గ అసెంబ్లీ సీటును ముస్లింలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో ముస్లింలు ఆందోళన చేపట్టారు. శుక్రవారం జుమా నమాజ్ అనంతరం వన్ టౌన్ ఏరియా చంగల్ రావు పేట లోని జామియా మసీదు, అల్లిపురం లోని మస్జీద్ ఏ ఫిర్దోస్ వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో ప్రదర్శన నిర్వహించారు. ముస్లింల కు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మస్జీద్ ఏ ఫిర్దోస్ కమిటీ అధ్యక్షుడు మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ విశాఖ జిల్లా జనాభాలో రెండో స్థానంలో ఉన్న ముస్లింల కు చట్టసభలలో సరైన ప్రాతినిధ్యం ప్రధాన రాజకీయ పార్టీలు కల్పించక పోవడం దారుణమని విమర్శించారు. ముస్లింల సమస్యల పరిష్కరం కోసం విశాఖ దక్షిణ నియోజకవర్గ అసెంబ్లీ సీటు ముస్లింలకు ప్రధాన రాజకీయ పార్టీలు కేటాయించలని డిమాండ్ చేశారు. జామియా మసీదు ప్రెసిడెంట్ అక్బర్ మాట్లాడుతూ దక్షిణ నియోజక వర్గంలో 25 వేల ముస్లిం ఓటర్లు వున్నారు అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు టికెట్ ఇవ్వకుంటే, ముస్లిం నేతలు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీచేస్తారని తెలిపారు.

## పోలీసు శాఖలో ఉద్యోగాలు ఇపిస్తామంటూ...ప్రియుడు,ప్రియురాలు జబర్దస్త్ కు మించి నకిలీ

### ఎస్సై గెటప్ లతో.. 3 కోట్ల రూపాయలు బురిడీ..కొట్టిన వైనం ఖతర్నాక్ కపుల్..

### బాబోయ్...అస్సలు మామూలుగా ఉండదు ఈ స్టోరీ...బాబోయ్



విశాఖలో వార్త మిర్రర్.. ఘరానా మోసం బయటపడింది. పోలీస్ ఎస్సై డ్రెస్ వేసుకుని.. జనాలకు మస్కా కొడుతూ ప్రేమజంట మోసాలకు పాల్పడింది. పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను బురిడీ కొట్టించింది ఈ జంట.. అమ్మో ఏకంగా రూ.3 కోట్ల వరకు వసూళ్లు చేసింది. ఆపై వీళ్ల అసలు రంగు బయటపడడంతో బాధితులు.. ఈ కిలాడీ జంటపై కేసు పెట్టగా.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు.అసలు స్టోరీ ఏంటి అంటే...పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నకిలీ %ు×% హనుమంతు రమేష్ , అతడి ప్రియురాలు యువకులకు ఆశ చూపించారు. వారి మాటలు నమ్మి కొందరు నిరుద్యోగులు మధ్యవర్తుల ద్వారా డబ్బులు ఇచ్చారు. ఈ కిలాడీ జంట ఎస్సై గెటప్‌లో హల్‌చల్ చేయడంతో వారంతా.. ఈ కపుల్ నిజమైన పోలీసులని నమ్మేశారు. ఆ తర్వాత వారి అసలు రంగు బయటపడడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 7 రంగంలోకి దిగిన విశాఖ పోలీసులు.. ఆధారాలు సేకరించగా నిందితులు హైదరాబాద్‌లో ఉన్నట్లు తేలింది. పోలీసు కమిషనర్ సూ



## శివనామస్మరణతో మారుమ్రోగిన మహేశ్వరం శివగంగ ఆలయం

### ప్రత్యేక పూజలో పాల్గొన్న తీగల

### కృష్ణా రెడ్డి,జెడ్పి చేర్పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ మార్చ్ 8 : ఈరోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మరియు మండల కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని... మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి.దేవదాయ శాఖ అర్చకులు సభ్యులు డైరెక్టర్లు కమిటీ మెంబర్లు అనిత రెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అనిత రెడ్డి శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆ పరమశివుడికి పంచామృతంతో అభిషేకాలు చేశారు....ఆ స్వామి వారి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరి మీద ఉండాలని కోరుతూ రంగారెడ్డి జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయానికి మహాశివరాత్రి సందర్భంగా వేల సంఖ్యలో ప్రజలు తరలివస్తారని.వారు కోరిన కోరికలు ఆ పరమశివుడు తీరుస్తాడని చెప్పుకొచ్చారు.అనంతరం గట్టుపల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.చైర్పర్సన్ అనిత రెడ్డి వెంట పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.


# శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి రధ యాత్ర ఊరేగింపు

(విశాఖ దక్షిణ)వార్త మిర్రర్..ఓం శ్రీమాతా జై భవాని ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి రధ యాత్ర ఊరేగింపు మహోత్సవ కార్యక్రమానికి ముక్య అతిధులుగా దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు శ్రీ శ్రీ సీత%శీ% రాజు సుధాకర్ గారు మన 35వ వార్డు కార్పొరేటర్ విలురి భాస్కరరావు 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకుటి నారాయణరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఊరేగింపు కార్యక్రమాన్ని పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో చైర్మన్ నాయన మల్లి బాబు గారు అబ్బాయి నాయన రమేష్ ధర్మకార్ధ బత్తి మంగరాజు మరియు గాయత్రి విద్యా లయాల అధినేత కొనతాల శ్రీనివాస్ అలాగే 35 వ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో భక్తులు కూడా పాల్గొన్నారు.



# మహిళల్లో రాజకీయ చైతన్య రావాలి.రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు

విశాఖపట్నం వార్త మిర్రర్ 08-03-24 మహిళల్లో రాజకీయ చైతన్య వస్తేనే సామాజికంగా ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. దళితులు రాజకీయాల్లోకి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో జరిగిన "మహిళా సాధికారత -ప్రభుత్వ విధానాలు" అనే అంశంపై జరిగిన సదస్సులో ఎంపీ బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలంటే దళితులు, మహిళలు రాజకీయంగా ఎదగాలన్నారు. రాజ్యాంగ హక్కులను దళితులు వంద శాతం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సమస్యలు అన్ని పరిష్కారం కావాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగపరంగా దళితులు, స్త్రీలపై ఉన్న వివక్షను తొలగించారని ,జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే మహిళలకు విద్యా పరమైన స్వేచ్ఛ తీసుకొచ్చారన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి అన్నారు. దామోదర్ సంజీవయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ సుద మాట్లాడుతూ దళితులకు ఉన్నత విద్య గగనంగా మారిందన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతుందని, మళ్లీ వలసలు పెరిగిపోయాయన్నారుస. రాజకీయంగా మహిళలు దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన ఏ ఎం ఎస్ అధ్యక్షులు బొడ్డు కళ్యాణ్ రావు మాట్లాడుతూ పిల్లల్లో నైతిక విలువలు పెంచే విధంగా, మంచి ప్రవర్తన అలవర్చుకునేటట్లు మహిళలు శిక్షణ ఇవ్వాలన్నారు. మన ఇంటి నుంచే మార్పు



మొదలవ్వాలని, ఇదొక ఉద్యమంగా సాగాలని పిలుపునిచ్చారు. జ్ఞానం ఉంటేనే సమాజంలో రక్షణ పొందగలమన్నారు. ఏఎంఎస్సి కార్యదర్శి జెవి ప్రభాకర్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతులవుతున్నారని, వారు రాజకీయంగా ఎదగాలంటే మహిళా బిల్లు అమల్లోకి రావాలన్నారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై మొదటిసారిగా అంబేద్కర్ భవనం విచ్చేసిన సందర్భంగా ఎంపీ బాబురావును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై. వసంతకుమారి, బీరా రత్నకుమారి, ఎంఎంఎస్ కార్యవర్గం జి సత్యనారాయణ ,ఆర్ సరస్వతి, కాంతారావు ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## శివ నామస్మరణలతో మార్మోగిన దేవాలయాలు.వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

### మహేశ్వరం శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,కౌశిక్ రెడ్డి

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ మార్చ్ 8 : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గములోని మహేశ్వరం, గట్టుపల్లి,మంఖాల్ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.మహాశివ రాత్రి సందర్భంగా ప్రజలందరికి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పరమశివుని కృపతో అందరికి మేలు జరుగాలని కోరుకున్నారు.ఉపవాస దీక్షలతో, జాగరణతో శివ నామ స్మరణతో సర్వత్రా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని,అందరి కోరికలు నెరవేరాలని,మహేశ్వరం నియోజకవర్గము అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ మార్చ్8 : మహేశ్వరం నియోజకవర్గం సహా తెలుగు ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.మీకు, మీ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములు ఇవ్వాలని పరమశివుడిని ప్రార్థిస్తున్నాని.ఈ వేసవిలో ప్రకృతి విపత్తులు సంభవించకుండా... ప్రజలకు తాగు, సాగు నీరు ఇబ్బందులు లేకుండా చూడాలని హరహర మహాదేవ ను కోరుకుంటూనాని తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె ఎల్ ఆర్





## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాక్షిగా బెల్టు షాపులను నివారించేందుకు ప్రతిజ్ఞ చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాక్షిగా బెల్టు షాపులను నివారించేవరకు విశ్రమించవద్దని తెలంగాణ మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. చౌటుప్పల పురపాలక కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం పండగ వాతారవరణంలా జరిగాయి. మహిళలు ప్లే కార్డులు ధరించి బెల్టు షాపులను నివారిస్తామని నినదించారు, ప్రతిజ్ఞ చేశారు. దిక్కులు పిక్కటిల్లెలా బెల్టు షాపులను నివారిద్దమ్ – కుటుంబాలను కాపాడుకుందాం అని పెద్ద ఎత్తున నినాదం చేశారు. బెల్టు షాపుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూతెలంగాణ భావిషత్తు ఆశాకిరణం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో మునుగోడు గడ్డ బెల్టు షాపులు నివారిస్తూ పుణితం అవుతుందన్నారు. ఒక్క రాజగోపాల్ రెడ్డి పిలుపుతో బెల్టు షాపు నిర్వాహకులు తట్ట బుట్ట సదురుకొని చిత్తగించారని, ఇది మహిళాల విజయమని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక స్వావలంబనతో మహిళలు అన్నీ రంగాలలో ముందుకు వెళ్లాలని, మహిళలు తలుచుకుంటే సాదించలేనిది ఏదిలేదన్నారు. అన్నీ రంగాలకు సంబందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో ఉప వైద్య అధికారి డా. యశోద, మున్సిపల్ కమీషనర్ యన్. వేంకటేశ్వర నాయక్, తహాశీల్దార్ యస్. హరి కృష్ణ, కౌన్సిలర్లు కసర్ల మంజుళ శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్,సందగల్ల విజయ సతీష్,బత్తుల రాజ్యలక్ష్మి స్వామి, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీదర్ బాబు,విద్యా సంస్థల చైర్మెన్ ఉజ్జిని మంజుళ, తంగడపల్లి ప్రదానోపాధ్యాయులు భార్గవి, వివిద రంగాల అధికారులు కవిత,శోభారాణి, ఆర్ పిలు లు, అంగన్వాడీల, ఆశ వర్కర్ల తో పాటు భారీ ఎత్తున మహిళలు హాజరయ్యారు. మహిళా దినోస్తవ వేడుక అసంతం బెల్టు షాపులపై ఉద్యమించే స్థాయిలో కన్నెర్రజేసింది...



## పరమసిద్ధి శివాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు బాతరాజు శంకరయ్య లక్ష్మీ దంపతులచే అభిషేక కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08 చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ టోల్ గేట్ సమీపంలో సర్వే నెంబర్ 611,612 లోగల తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన పరమసిద్ధి శివాలయంలో బాతరాజు శంకరయ్య లక్ష్మి దంపతులచే మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాతరాజు శంకరయ్య మాట్లాడుతూ.. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలియజేశారు.ప్రత్యేక పూజ కార్యక్రమంలో అనేకమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పంతంగి మాజీ ఉపసర్పంచ్ సత్యం, కడగంచి జనార్ధన్, తుర్కపల్లి శంకరయ్య,దేవరాజ్, బండ శేఖర్, బాతరాజు వెంకటేష్, రేఖ జంగయ్య,బోయ అంబేద్కర్, నరహరి, అవనమూర్తి పంతులు ,పంతంగి గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహా అన్నదానానికి యు ఎం టీ సభ్యులు అందించిన రూ.25,116/-

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 8. కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని శ్రీ సంఘ మహేశ్వర జాతర సందర్భంగా యూనిటీ మెటా టోకెన్ (యు ఎం టీ) క్రిప్టో కరెన్సీ సభ్యులు రూ.25,116/- మహా అన్నదానానికి విరాళంగా అందజేశారు. శుక్రవారం మహా శివరాత్రి ని పురస్కరించుకొని యు ఎం టీ సృష్టి కర్త బ్రిజ్ మోహన్ ఆదేశాల మేరకు, శివ గంగ, ధరూర్ సారధ్యంలో కటుకం మురళి, ఇందూరి నరేష్, మారంపల్లి రవీందర్, తోగరి రవీందర్, అన్నాడి మనోహర్ రెడ్డి, కటుకం ప్రభాకర్, కటుకం చంద్ర శేఖర్, అద్దగట్ల రాజేశం, దువ్వ సత్యనారాయణ, గడప మనోహర్, అషాడపు పోషెట్టీ, హనుమండ్ల శివ గణేష్, గుంటుక రఘు, డా. జక్కని గణేష్, మారు భూమా రెడ్డి, గట్ల శ్రీనివాస్, వనతడుపుల సత్తయ్య, శ్రీధర్ లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్నమనెని రామ్ చందర్ రావు కు అందజేశారు. ఆలయ కమిటీ వారు యు ఎం టీ సభ్యులకు స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం యు ఎం టీ సభ్యులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పోతుగంటి చిన్న భూమయ్య, చెప్యాల నర్సయ్య, చీటీ వెంకట్ రావు, గొడ్డుబర్ల సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాట్లవాయి గ్రామములో యువకుని దారుణ హత్య



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8 రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చందిన నాగెల్లి సురేష్(24) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు తల పై బలమైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసి, వ్యవసాయ బావిలో పడవేశారు. మృతుని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తూన్నారు. ఈ సంఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, రూరల్ సిఐ ఆరిఫ్ అలీ ఖాన్,రాయికల్ ఎస్సై అజయ్, డాగ్ స్క్వాడ్ బృందం తో కలిసి నేర స్థలం పరిశీలించారు. మృతుని మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకే నారాయణపూర్ బిజెపి మండల అధ్యక్షునిగా సుర్వి రాజు గౌడ్ ఎన్నిక

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 8 (వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నారాయణపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జై హిందు ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. జిల్లాశాఖ అధ్యక్షుని ఆదేశాల మేరకు నారాయణపుర్ మండల పార్టీ నూతన అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ని నియమించినందున ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో ఆత్కూరి రాములు అనే వ్యక్తి పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా 04/03/2024న జరిగిన మండల పదాధికారుల సమావేశంలో మండల అధ్యక్షుని ఎన్నిక కోసం జరిగిన మీటింగ్లో ఆరోజు ఎవరిని కూడా అధ్యక్షుడిగా ప్రకటించలేదు, కానీ ఆరోజు అధ్యక్షుని పదవి కోసం ఆశావాహుల పేర్లను జిల్లా పార్టీకి పంపించడం జరిగింది కానీ పార్టీని,పత్రికా విలేకరులను,ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తన తమ్ముడు అయినా ఆత్కూరి గిరి మండల ప్రధాన కార్యదర్శిగా ఉండి ఆ రోజు మినిట్ బుక్కు తన దగ్గర పెట్టుకొని ఎవరు చేయని తీర్మానాన్ని పార్టీ తీర్మానంగా సృష్టించి పత్రికాముఖంగా ఆత్కూరి రాములు అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లుగా ఇచ్చిన ప్రకటన చెల్లదు, వీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు జిల్లా శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. కావున జిల్లా శాఖ వీరిపైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి తంగళ్ళ సత్తయ్య,వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,కుకుడాల మహేందర్ రెడ్డి,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్,గొల్లూరి యాదగిరి, కొర్ర శంకర్ నాయక్, పార్టీ పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08 చౌటుప్పల పురపాలక కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం రోజున పండగ వాతారవరణంలా జరిగాయి. లింగారెడ్డిగూడెం 01వార్డు చెందిన ఆశా వర్కర్ బోదుల కళావతిని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఘనంగా సన్మానించడం జరిగింది. తరంతరం మాట్లాడుతూ ఆశా వర్కర్లు కరోనా టైంలో ప్రజలకు అతి దగ్గర ఉంటూ ఎన్నో సేవలు చేశారు. కరోనా వస్తుందని తెలిసిన ధైర్యంగా వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి దగ్గరుండి ప్రజలకు ఇప్పించడం జరిగింది. వీరి సేవలు మరువలేనివి అని అన్నారు. బోదుల కళావతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మా సేవలు గుర్తించి నన్ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు..

## సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని టిఆర్ఆర్ఎస్ పిలుపునిస్తుంది




హైదరాబాద్,మార్చ్ 8( వార్త మిర్రర్):సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న జన్మించారు.భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. ఆమె 127వ వర్ధంతి ని 10-3-2024 ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక కులస్తులు ప్రతిఒక్కరు జరుపుకుని ఘన నివాళులు అర్పించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుఃది



## మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

నడిగూడెం,మార్చి 8,(వార్త మిర్రర్) మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంను జడ్పిటిసి,జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ బాణాల కవిత నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయ రామారావు,గుండు లింగరాజు,జూలూరు వీరాచారి, రాజాచారి,నాగ బ్రహ్మచారి, ఎలుగూరి నాగరాజు,యూత్ నాయకులు గుండు మహేందర్, కిరణ్,దున్న రాజు,తదితరులు పాల్గొన్నారు...



## ఎన్నో పోరాటాలకు ఎంతో చరిత్రకు చిహ్నమైన తెలంగాణ రాష్ట్రంలో చెక్కుచెదరని నిర్మాణంగా చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది "భువనగిరి కోట."

### 3000 ఏళ్ల నాటి ఈ దుర్గం ఎన్నో ఆశ్చర్యపరిచే నిర్మాణాలకు సౌధం

### భువనగిరి ఫోర్ట్ అభివృద్ధి చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్వదేశీ దర్శన్ 2.0 స్కీం కింద మొదటి విడతగా 69 కోట్లు మంజూరు

వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ యాదాద్రి భువనగిరి జిల్లా,చాణిక్య వంశానికి చెందిన ఆరవ రాజు త్రీభువన మల్ల విక్రమాదిత్య అతని పేరు మీదుగా త్రిభువనగిరి పేరు వచ్చింది కాలక్రమేన భువనగిరిగా మారింది. ఈ కోట చూడడానికి పక్క జిల్లాలతో పాటు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల వారు కూడా సందర్శిస్తారు. హైదరాబాద్ నగరానికి 47 కిలోమీటర్ల దూరంలో ఏకశిల రాతి గుట్టపై నిర్మించిన ప్రాచీన భువనగిరి కోటఅనేక పోరాటాలకు, చారిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న భువనగిరి కోట చెక్కు చెదరని నిర్మాణంగా సాక్షత్కరిస్తోంది. 610 మీటర్ల ఎత్తులోని కొండపై ఈ కోట నిర్మించబడింది.కోట లోపలి ప్రాంగణంలో గుర్రాల కోసం కొట్టాలు, ధాన్యాన్ని నిలువచేయడానికి ధాన్యాగారాలు, సైనికుల కోసం సైనికాగారాలు ఉన్నాయి. రాజ భవనాల క్రింద శిలాగర్భంలో అనేక రహస్య మార్గాలున్నాయని, అవి ఎక్కడికి వెళ్తాయో ఇప్పటికీ కూడా అంతుచిక్కడంలేదని చెబుతారు. అంతఃపురం పరిసరాల్లో నీళ్ళను నిల్వ చేసుకునే రాతి తొట్టెలు, చాళుక్యుల శిల్పరీతిని ప్రతిబింబించే రాజప్రాసాదాలు, పుష్పాలంకరణలు, కాకతీయ శైలిలో అనేక శిల్పా కళాకృతులు చెక్కబడ్డాయి. కోటకు సమీపంలో ఒక శివాలయం, నల్లని నంది విగ్రహం, కొండ కింద పచ్చలకట్ల సోమేశ్వరుడు, బమ్మదేవర ఆలయం, ఉన్నాయి. మూడువేల ఏళ్లకు ముందే నిర్మించబడిందని కోట నిర్మించడానికి ముందే ఈ ప్రాంతంలో మానవ ఆవాస చిహ్నాలు ఉన్నట్లు తెలుస్తుంది మధ్య రాతియుగం నాటి మానవ నివాస జాడలు నవీన శిలా యుగం నాటి మానవ ఆవాసాలు కనుగొనబడ్డాయి మధ్య పాత రాతియుగం నాటి బొరిగేలు దానాలు రాతి గుడ్డలు కత్తులు సమాధులు మొదలైనవి కూడా బయటపడ్డాయి భువనగిరి కోట కొంతకాలం కుతుబ్ షాహిలా పరిపాలనలో కూడా ఉంది 16 87 లో సంవత్సరంలో మొఘాలుల గోల్కొండ కోటను అక్రమించినప్పుడు ఈ భువనగిరి కోట మొ ఘలుల పాలనలోకి వచ్చింది కల్లుగీత కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న 1708 లో ఓరుగల్లును జయించుకొని. తర్వాత భువనగిరిని తన ఆధీనంలోకి తీసుకున్నాడు. భువనగిరి కోట మొదటి ద్వారాన్ని ఉక్కు ద్వారా అని పిలుస్తారు. నిజాం రాజు తన సొంత ఖర్చుతో ఈ ద్వారాన్ని నిర్మించినట్లు చెబుతారు ఇది గోల్కొండ కోటలోని మొదటి దర్వాజా ఫతే దర్వాజాను పోలి ఉంటుంది ఎత్తైన గోడలు విశాలమైన గదులు ఇస్లాం సంస్కృతి నిర్మాణ శైలిలో కనిపిస్తాయి.. సేకరణ వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్

# నాటిస్ఫూర్తితో నేడు మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు

## వ్యతిరేకంగా సమానత్వ సాధనకై పోరాడుదాం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08 తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మండల ఆఫీస్ బెరర్స్ సమావేశం జరుగగా ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వ్యవసాయ కూలీ, సంఘం సీనియర్ నాయకురాలు చిదుగుల్ల యాదమ్మ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా నర్సింహ్మా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహా చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, బ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం,



నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని నర్సింహ్మా తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయాన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపై నా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నగ్నంగా ఎందుకు తిరగడం లేదని వ్యాఖ్యానించి స్వేచ్ఛ అనే పదానికి వక్ర భాష్యం చెప్పారు హర్యానా సీఎం ఖట్టర్, మహిళా స్వేచ్ఛ వినాశనానికి పునాది అంటూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు ఈ విధంగా ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో ఒక 2023 సంవత్సరంలో నాలుగు లక్షల 45 వేల కేసులు నమోద అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షత ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య, మామిడి స్వరూప, మండల సహాయ కార్యదర్శిలు రాపోతు పద్మ ,యాట బాలరాజు పాల్గొన్నారు.



## 7వ బెటాలియన్ ఆర్పిఎస్ ఎఫ్ దేవాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

### ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన పలువురు ఆర్పిఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది

సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 8... 7వ బెటాలియన్ ఆర్ పిఎస్ఎఫ్ మౌలాలి ఆవరణలో ఉన్న లోని శివాలయంలో పాలూరు రైల్వే సిబ్బందితోపాటు స్థానిక ప్రజలు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాది మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకుని భక్తి పారవశంలో మునిగితేలారు. ఈ సందర్భంగా ఆర్పీఎస్ఎఫ్ కమాండింగ్ ఆఫీసర్ ఎస్.ఎన్.ఓజా, ఏ ఎస్ సి డి.శ్రీనివాసరావు, ఏపీ ఎఫ్ రతన్ సింగ్, ఆనంద్ కుమాల్, ఎన్. బిక్షమియా, ఆలయ కార్యదర్శి ఉదయ్ భాన్, ఏఎస్ సి జి. శ్రీనివాస్, ఏ ఎస్ సి జే. కే శ్రీ వాస్తవ్, ఏఎస్ఐ కెవి నాయక్, ఏఎస్ఐ ఉదయభాను, కానిస్టేబుల్ నరేష్ కుమార్, సాయి వీర్ సింగ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## నల్లగొండ జిల్లాలో చైన్ స్నాచర్స్ ముఠా అరెస్టు

### డిఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మార్చి 8:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లాలో మహిళల మెడల బంగారు గొలుసులు లాక్కొని వెళ్లే దొంగల ముఠాను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన కున్రెడ్డి పిచ్చమ్మ గ్రామ శివారులోని పొలానికి ఈ నెల 3న ఉదయం 10వెళ్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై ఆమె మేడలోని ముదున్నర తులాల పుస్తెల తాడు లాక్కొని పోయాడన్నారు. ఫిర్యాదుపై విజయపురి పట్టణ ఎస్ఐ ఎస్. సంపత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో పెద్దవూర వై జంక్షన్ వద్ద సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై అనుమానస్పదంగా వెళ్తుండగా వారిని ఆపి విచారించగా తిప్పర్తి మండలం పాలెం గ్రామానికి చెందిన ఈద సతీష్, పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన జింకల నాగరాజు బావ బావమరదులుగా తెలిపారన్నారు. వీరిద్దరూ గత కొంతకాలంగా పనులు చేయకుండా మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటై కష్ట పడకుండ డబ్బులు సంపాదించాలని చైన్ స్నాచింగ్ చేసేందుకు సతీష్ హోండా బైక్ పై తిరుగుతూ గత జనవరి 10న నకిరేకల్ శివారులో పశువులు కాసే మహిళ మేడలో నుండి రూ.40,000ల విలువైన 6.2గ్రాముల బంగారు గొలుసు లాక్కొని పోయారన్నారు. ఫిబ్రవరి 25న పెద్దవూర మండలం వెలమగూడెంలో వృద్దురాలు మేడలో నుండి రూ.35,000ల విలువైన 4.84 గ్రాముల బంగారు గొలుసు, మార్చి 3న పెద్దగూడెం గ్రామ శివారులో ఒంటరి మహిళ మేడలో నుండి రూ.1.45లక్షల విలువైన 3.5 తులాల బంగారు గొలుసును లాకకెళ్ళారని తెలిపారు. నిందితులు నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో పలు చైన్ స్నాచింగ్ కేసులలో ఉన్నారన్నారు. నిందితుల నుండి 4.6తులాల బంగారం, హోండా షైన్ బైక్, 2మొబైల్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులిద్దరినీ మిర్యాలగూడ జెఎఫ్సిఎం ముందు హాజరు పరచగా జ్యూడిషియల్ కస్టడీకి పంపుతూ ఆదేశించారని తెలిపారు. తన పర్యవేక్షణలో కేసును చెందించిన నాగార్జునసాగర్ సిఐ కె. భీషన్న, ఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ జి. ఆనందయోగి, కానిస్టేబుల్స్ కిషన్, రాజు, కోటయ్య, రవి, నాగరాజు, జావెద్, హోంగార్డులు మధు, రాంబాబు, మట్టయ్య, వెంకటరాంరెడ్డిలను జిల్లా ఎస్పీ చందన దీప్తి ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.



## తార్నాక డివిజన్ లో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8 ... శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తార్నాక డివిజన్లోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి . ఈ సందర్భంగా మహిళలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున శివయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. లాలపేట్ ముత్తమ్మ తోట హనుమాన్ నగర్ లోని శ్రీ శివాంజనేయ దేవాలయం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఇంద్రసేనారెడ్డి, టెంపుల్ ఇంచార్జి పీఎల్ శ్రీనివాస్, సెక్రటరీ రాజేశ్వర్ గౌడ్, కోశాధికారి బి. రాజు, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 08 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళలకు ఆశలు చిన్నవే కానీ ఆశయాలు పెద్దవి మహిళలు తలుచుకుంటే కుటుంబాన్ని కాకుండా సమాజాన్ని కూడా మార్చగల శక్తి సామర్థ్యాలు మెండుగా ఉన్నాయని పుట్టబోయే పిల్లల నుండి కాటికి కాలు చాపే వరకు కంటి పాపలా కాపాడుకునే శక్తి ఓర్పు నైపుణ్యం సహనం మహిళలకు సొంతమని చెప్పారు. ప్రతి మహిళ తాను చేపట్టదలుచుకున్న పనులు పూర్తయ్యే వరకు పట్టు వదలని రాణి రుద్రమదేవి లాగా కృషి చేస్తుందని తన ఇంటిని నందన వనం చేసే శ్రీమతికి పాదాభివందనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోల శిరీష పాశం శ్యామల ఏనుగు మాధవి కొల్లు మంజుల శిగ లక్ష్మి జట్ట మంజుల యాస మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మొటకొండుర్ మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 08 :



యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండుర్ మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజున శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక పంచామృతాభిషేకం, బంతి పూలమాలలు, బిల్వ పత్రం తోరణంతో ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి అలంకరణతో.. ఓమ్ నమః శివాయ ఓమ్ హర హర మహాదేవ శంభో శంకర అంటు భక్తులు ఆలయంలో మహాశివరాత్రి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు.



## ఆత్మకూరు(ఎం)మండలంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

### "శివాలయాలకు పోటెత్తిన మహాశివరాత్రి జాగారం భక్తులు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 08 : మహా శివరాత్రి పురస్కరించుకొని ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంతో పాటు మండలంలోని మొరిపిరాల, కొరటికల్, రహీంఖాన్ పేట, పారుపల్లి, ఖప్రాయపల్లి, కూరెళ్ళ, పల్లెర్ల గ్రామాల్లోని శివాలయాలలో శుక్రవారం రోజున మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే మహాశివరాత్రి జాగరణ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు భారీగా పోటెత్తారు. ఆలయములలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయాగ్రామాలలోని ఆలయాల కమిటీ అధ్యక్షులు మహదేవులను పూజించి అర్చించనలు నిర్వహించారు. భక్తులకు అనుకూలంగా సౌకర్యాలు కల్పించారు. ఓమ్ నమఃశివాయ ఓమ్ శంభో హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు శివాలయాలకు పోటెత్తారు.






## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి, జనయేత్రీ ఫౌండేషన్

### మహిళా దినోత్సవంలో మహిళలను సన్మానించిన

బత్తుల మాధవి మిర్యాలగూడ, మార్చి 8:- ( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రీ ఫౌండేషన్. ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సతీమణి బత్తుల మాధవి హాజరై వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గెలుపులో మహిళల భాగస్వామ్యం కీలకం, మాకు అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతీ ఆడపడుచుకి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, మదిహాలు మాట్లాడుతూ అబల కాదు సబలా అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని, ముందుంటారని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో సేవలాందించిన మహిళలను బత్తుల మాధవి, కౌన్సిలర్లు కె. నాగలక్ష్మి, పి. అనిత, ఫర్జానా, వరలక్ష్మి, మంజుల, షీ టీం ఏఎస్ఐ తబిత, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు శివలీలా రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా జరిన, మాదిహా ఫాతిమా, నందిని, ఫెరోజా, ఉమా, నవ్య, రెహానా, శ్వేత, భవాని, వాణి, సైదమ్మ, స్వాతి, సంతోషి అంజూమ్ నౌషిన్ నవ్య అఖిల పాల్గొన్నారు.



## "సమానత్వం, వాటా"పై మహిళా చైతన్యం అవసరం

### ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లక్ష్మీనారాయణ

### ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8... మహిళలు నిత్యజీవితంలో "సమానత్వం, వాటా"పై చైతన్యం కలిగి ఉండాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లక్ష్మీనారాయణ అన్నారు. ఈక్వాలిటీ, ఈక్విటీ మధ్య తేడా గుర్తించాలని చెప్పారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన... ఈ సూత్రాన్ని కార్యాలయాలు, సమాజం, జీవితంలో అనుసరించాలని సూచించారు. ఉత్సవం అంశం అయిన "ఇన్వెస్ట్ ఇన్ విమెన్-యాక్సిలరేట్ ప్రోగ్రెస్" ప్రొఫెసర్ వి.లక్ష్మీనారాయణ ప్రసంగించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అర్జున్ రావు మాట్లాడుతూ మహిళా దినోత్సవానికి గొప్ప చారిత్రక నేపథ్యం ఉందని అన్నారు. విభిన్న రంగాల్లో మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. ఉత్సవంలో మహిళా సాధికారత విభాగం అధ్యక్షురాలు డాక్టర్ సి.ఎస్.స్వాతి, కన్వీనర్ నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ అనుపమ, అనపర్తి, డాక్టర్ బాలు నాయక్, ప్రొఫెసర్ ఈసీ మెంబర్ సయ్యదా తలాత్ సుల్తానా, సైకియాట్రిస్ట్ పూర్ణిమా నాగరాజు, విద్యార్థులు, రీసర్చ్ స్కాలర్స్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మహిళా సాధికారత, ఆరోగ్య సంరక్షణపై ప్రసంగించారు. మహిళల్లో సాధారణంగా తలెత్తే... శారీరక, మానసిక ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జీవనశైలిలో మార్పులతో సమస్యలను అధిగమించాలని చెప్పారు. వృత్తిగత జీవితంతో పాటు కుటుంబ జీవితానికి సమయం కేటాయించుకోవాలని, ఆహ్లాదంగా ఉండాలని వివరించారు. ఉత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్, మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8... మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి కుటుంబ సమేతంగా పరమేశ్వరునికి వేద పండితులచే రామలిగేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజు శివుని ఆరాధనకు అత్యున్నతమైన రోజు అని, శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్న భక్తులకు ఆ పరమశివుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని, తెలంగాణ ప్రజలకు సుఖసంతోషాలను, శాంతిని ప్రసాదించాలని కోరుకుంటూ.. మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.




## ఎఐఎఫ్డిడబ్లు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మిర్యాలగూడ, మార్చి 8:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా ఎఐఎఫ్డిడబ్లు ఆధ్వర్యంలో మిర్యాలగూడ రౌండ్ దగ్గర రామంజి జ్యోతి, ఎఐఎఫ్డిడబ్లు జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్డిడబ్లు రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక మూలన మహిళలపై లైంగిక దాడులు వేధింపులు అవమానాలు హత్యలు ప్రేమను దాడులు జరుగుతున్నాయన్నారు స్త్రీలు పురుషుల సమానత్వం కోసం పెట్టుబడిని పెట్టమని పిలుస్తున్నాము ఐక్యరాజ్యసమితి నినాదాలు ఎంత గొప్పగా ఉన్న ఆచరణ ఉంటేనే మార్పు వస్తుందన్నారు. 1820 సంవత్సరంలో 6 పోరాటాలు చేశారన్నారు. 1857 సంవత్సరంలో మార్చి 8న పెద్ద సంఖ్యలో మహిళలు 10 గంటల పని దినాలు కోసం మహిళలు పోరాటలు చేసి హక్కులు సాధించుకున్నారన్నారు. చట్టాలు, న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ ఉన్న మహిళలకు ఎక్కడ రక్షణ కల్పించడం లేదన్నారు. కార్యక్రమంలో చంద్రకళ, లింగమ్మ, విశాలాంధ్ర, సుకన్య, స్వర్ణమ్మ, శ్రామిక మహిళా నాయకులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆరుట్ల కంఠమహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

వార్తమిర్రర్,మంచాల ఇబ్రహీంపట్నం ప్రతినిధి

మార్చి8 మహాశివరాత్రి సందర్భంగా ఆరుట్ల కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించిన గౌడ సంఘం పెద్దలు. మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవాలయంలో కొలువై ఉన్న శివలింగానికి శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఆరుట్ల గౌడ సంఘం అధ్యక్షుడుతంగడి పల్లి నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడుసుంకరి ప్రవీణ్ గౌడ్,గౌడ సంఘం పెద్దలుపాండాల యాదయ్య గౌడ్(టీచర్),సుంకరి శ్రీనివాస్ గౌడ్ (టీచర్) ,పాండాల సత్యనారాయణ గౌడ్, మాడుగుల కృష్ణా గౌడ్,అంతటి చంద్రమౌళి గౌడ్,సుంకరి శ్రీనివాస్ గౌడ్,మాధగోని జంగయ్య గౌడ్,సిద్ధ గొని రమేష్ గౌడ్,కొత్తపల్లి శేఖర్ గౌడ్,ముద్దం శ్రీనివాస్ గౌడ్,మద్దెల రాఘవేందర్ గౌడ్,చెరుకు జస్వంత్ గౌడ్,కొత్తపల్లి విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామ చంద్రమౌళిశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి మార్చి 08 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ శివరాత్రి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ చంద్రమౌళిశ్వర స్వామి దేవాలయంలో శివ లింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ కమిటీ సభ్యులు,పూజరులు స్వాగతం పలికి,శాలువాతో సన్మానం చేసారు.అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ శివరాత్రి పండుగ రోజున ఆలయంలో శివుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని,పిలిస్తే పలికే ఆ భోళా శంకరుడి ఆశీస్సులు ప్రజలు అందరి పైన ఉండాలని, కోరిన కోరికలు నెరవేరాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ దైవ చింతనతో,భక్తి శ్రద్ధలతో మానసిక ప్రశాంతత కలిగి ఉండాలని కోరారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ మరియు దూదిపాల వేణుధర్ రెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎమ్.ఏ సిరాజ్ ఖాన్,అందుగుల లింగయ్య,పెద్దిశెట్టి సుధాకర్,బొడిగే శంకర్ గౌడ్,గంధం సురేష్,కోట్ల జగదీశ్,కందుల వెంకట్ రెడ్డి,లాలు నాయక్,నీలం శ్రీనివాస్ యాదవ్,రామావత్ రవి నాయక్,బాల్ సింగ్,బోడ అశోక్,ఆలయ కమిటీ నిర్వాహకులు కామిశెట్టి పాండరయ్య,నీలా లక్ష్మయ్య, బొడిగే బాలరాజు గౌడ్, కేసాని లింగా రెడ్డి,పూజరులు పాల సదా శివ శర్మ, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు...



## పాతబస్తీ మెట్రో శంకుస్థాపన కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8... ఫలక్‌నుమా వద్ద మెట్రో నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. దాదాపు 5.5 కిలోమీటర్ల మార్గంలో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నూమా వరకు ఈ మెట్రో నిర్మాణం, ఇందుకోసం సుమారు రూ.2 వేల కోట్ల వరకు ఖర్చు తో పనులు చేపటరు. ఎంఐఎం పార్టీ సలహా సూచన ప్రకారం పాత బస్తీని అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్బంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతు పాతబస్తీకి మెట్రో రైలు అనేది సుదీర్ఘమైన స్వప్నంగా మారింది అని పేర్కొన్నారు. ఎన్నో కారణాలతో మెట్రో అక్కడ సాధ్యం కాలేదు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాతబస్తీ మెట్రో ప్రణాళిక ముందుకు కదిలింది అని చెప్పారు..ఈ కార్యక్రమం లో గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు(సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, మరియూ షబ్బీర్ అలీ గారు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, సీఎం ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి దానకిషోర్, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి , జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోజ్, పట్నం మహేందర్ రెడ్డి గారు, బొంతు రా%శీ% మోహన్, మరియు ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.



## ఆఖండ జ్యోతి యాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 08 :

శుక్రవారం రోజు ఉదయం హైదరాబాద్ లో బర్కతుపురా చమన్ యాదాద్రి భవన్ నుండీ యాదగిరి గుట్ట వరకు ప్రారంభించబడిన శ్రీ శ్రీ శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి " అఖండ జ్యోతి " యాత్రను ప్రారంభించిన ఆలేరు శాసనసభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట దేవస్థానం కార్యనిర్వహణాధికారి ,తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి , పడాల శ్రీకాంత్ మరియు కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.



## మహదేవుపురం గ్రామంలోని ఉమామహేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 08 : యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవ్ పురం గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో అక్కన్న మాదన్న శివాలయంలో ఉమామహేశ్వరి స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు ఆకుల ప్రభాకర్ , స్థానిక మాజీ సర్పంచ్ వేణుగోపాల్ , ఆలయ చైర్మన్ దండం ప్రభాకర్ , స్వామి రెడ్డి , మాజీ ఆలయ చైర్మన్ సిద్ధులు మరియు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పులిగిల్లలోఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 8 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఉన్న10 వ వార్డులో శుక్రవారం రోజున సిసి రోడ్లు నిర్మాణం చేపట్టారు.ఇట్టి సి సి రోడ్ల నిర్మాణాలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో గ్రామంలోని సిసి రోడ్లు చేపట్టినట్లు పులిగిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం అన్నారు. గతంలో వేసిన సి సి రోడ్లు పూర్తికాక పోవడంతో మిగిలిన రోడ్లను ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో పూర్తి చేయడం జరుగుతుంది.అని అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ పాశం స్వామి,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వాకిటి సంజీవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పర్వతం రాజు,జక్కిడి చంద్రారెడ్డి,కంబాలపల్లి నరసింహ,నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి



మిర్యాలగూడ, మార్చి 8:- (వార్త మిర్రర్)నల్గొండ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని ఏఐసిసి అధిష్టానం శుక్రవారం నాడు ప్రకటించింది. నేడు ప్రకటించిన తెలంగాణలోని నాలుగు లోక్ సభ స్థానాల్లో నల్గొండ స్థానం రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డికి కేటాయించారు. జనవరి 2, 1980లో జన్మించిన కుందూరు రఘువీర్ రెడ్డి వయస్సు 44, పట్టభద్రులు వృత్తి వ్యాపారంలో ఉన్నారు.భార్య లక్ష్మి, ఇద్దరు సంతానం ఈశాన్వి, గౌతమ్ రెడ్డిలున్నారు. కుందూరు రఘువీర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం 2009లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, 2014లో పీసీసీ సభ్యుడుగా, 2018లో పీసీసీ సభ్యుడిగా, 2021 పీసిసి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి సోదరుడు జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ శాసనసభ్యుడిగా గెలిచేలా తీవ్ర కృషి చేశారు. అదేవిధంగా దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో రఘువీర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.



## శేరిలింగంపల్లి: గోపినగర్ గుట్టపై శివపార్వతుల కళ్యాణం

శేరిలింగంపల్లి: మార్చి 08: (వార్త మిర్రర్ న్యూస్): శేరిలింగంపల్లి పరిధిలోని గోపినగర్ గుట్టపై మహాశివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు బండకింది పూర్ణచందర్ గౌడ్, ఉష దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. గుట్టపై భక్తులు ఉపవాస దీక్షలను విరమించారు. ఆలయ యాజమాన్యం లీలానంద్ కుమార్ గౌడ్, సరిత దంపతులు భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. శివాలయం, హనుమాన్ దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో అర్జున్ గౌడ్, భారతి, రాజమణి, నరసింహ గౌడ్, లలిత, ప్రభావతి, గోపాలకృష్ణ, రజిత, యోగ మురళీధర్ గౌడ్, అశ్విని, శ్వేత, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 8యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలశివాలయాలలో శివనామస్మరణతో భక్తుల కోలాహలంతో ఓం నమశ్శివాయ శంభో శంకర,హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో ప్రతి ఆలయంమార్మోగింది.మహాశివరాత్రి రోజున శివ భక్తులు ఉపవాస దీక్ష నిర్వహిస్తారు. ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొని గ్రామంలోని శివాలయం వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు చేసి స్వామివారి సన్నిధిలో ఉపవాస దీక్ష లో ఉన్న భక్తులు శివాలయాన్ని దర్శించుకుని ఆ పరమశివుని యొక్క అనుగ్రహం పొంది ఆశీస్సులు తీసుకొని తమ తమ కుటుంబ సభ్యులు,అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనిమహాదేవున్ని భక్తి శ్రద్ధలతో వేడుకుంటారు. శివాలయాన్ని దర్శించుకున్న అనంతరం తమ ఉపవాస దీక్షను ఖర్జూర పళ్ళతో దీక్షను విరమించి పండ్లు స్వీకరించి,నిష్ఠతో దీక్షను చేపట్టడం జరుగుతుంది. మండలంలోని వివిధ గ్రామాలలో శివ భక్తులందరూ ఘనంగా మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతోఆనందోత్సవాలతో జరుపుకున్నారు.



## యువజన కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులుగా ముకురోజు రాజు నియామకం

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ యువజన కాంగ్రెస్ దేవరకొండ మండలంలో బలోపేతానికి మరింత కృషి చేస్తానని దేవరకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన ముకురోజు రాజు అన్నారు.. దేవరకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా దేవరకొండ మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన ముకురోజు రాజు ను నియమిస్తూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు మాట్లాడుతు దేవరకొండ మండలంలో యువజన కాంగ్రెస్ మరింత బలోపేతానికి తాను కృషి చేస్తానని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా పనిచేస్తామని వారు తెలిపారు.తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంటు ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరు ధనలక్ష్మి, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, ఎంపీపీ జాను యాదవ్, కోటిముక్కల మాజీ ఎంపిటిసి జటావత్ లక్ష్మీపతి, మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న, కొర్ర లక్ష్మణ్ మండల నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళలు ఉక్కు మహిళ ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

## మహిళ సాధికారతవైపు అడుగులు వేయాలి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ :మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పరిధిలో గల ప్రభుత్వ మహిళ గిరిజన డిగ్రీ కళాశాలలో శక్తి సూపర్ మహిళ,ఇందిరా ఫెలో యువజన కాంగ్రెస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ ఉక్కుమహిళ ఇందిరా గాంధీ ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారతదేశం మహిళా సాధికారతవైపు అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను భారతదేశ అభివృద్ధి కోసం ధన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు మరింత మెరుగైన లక్ష్యాలను ముందుకు వెళ్లాలని వారు తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాల అధ్యాపకులను ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం యాదవ్,చందంపేట ఎంపీపీ పార్వతి,




చందంపేట జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జూలూరి ధనలక్ష్మి,కొర్ర రాంసింగ్ నాయక్.సూపర్ శక్తి షి రాష్ట్ర కో ఆర్డినేటర్. ఇందిరా ఫెలో.మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి.మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్ ఎంపీటీసీ వడిత్య బిక్కు నాయక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరిక్రిష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు నాయక్ వివిఆర్ పులిజాల వెంకటయ్య సుజిత్ సాయి సతీష్ గౌడ్ ఇందిర పెలో ఫౌండర్ అనిత సురేష్ తదితరులు ఉన్నారు



## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణ మహొత్సవం

చింతపల్లి వార్తమిర్రర్ మార్చి 8చింతపల్లి మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం వేద పండితులు ఆదిత్యని సత్యనారాయణ, ఆదిత్య మహేందర్ శర్మ, భాస్కర్ శర్మ మంత్రోచ్ఛారణల నడుమ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ శివ పార్వతుల కళ్యాణాన్ని చూడడానికి చింతపల్లి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అనేకసంఖ్యలో హాజరయ్యారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య ,కమిటీ సభ్యులు తెలిపారు. కళ్యాణ తంతు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సాయి ఆస్థాన భజన బృందం వారిచే సంగీత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## తీర్థాల సంగమేశ్వరుడు, కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు

### - నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు

లిఖమ్మంరూరల్ మార్చి 8 వార్త మిర్రర్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం, కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని, సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు ఉన్నారు.




## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం

మిర్యాలగూడ, మార్చి 8:-( వార్త మిర్రర్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ వనిత, కుసుమాంబ ఆధ్వర్యంలో పట్టణంలోని గౌరవనీయ వివిధ రకాల వృత్తులలో ఉన్న మహిళా మణులకు సన్మానం చేశారు.42 వ వార్డు కౌన్సిలర్ సత్యవేణి, సీడీపీఓ ఆర్.మమత, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ పిఆర్ఓ సిల్వర్ కేసీజీఎఫ్ రాయపూడి భవాని, రీజియన్ చైర్పర్సన్ వీరవెల్లి పద్మావతి, జోన్ చైర్పర్సన్ కేసీజీఎఫ్ కోప్పురావూరి రమాదేవి, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కేసీజీఫ్ తిరునగరు పద్మావతి, రీజియన్ సెక్రటరీ కేసీజీఫ్ గుంటూరు అనిత, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ ఆర్టీసీ కండక్టర్స్ కు సన్మానం చేశారు. కార్యక్రమానికి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కేసీజీఎఫ్ కొండూరు ఇందిరా, ట్రెజరర్ కేసీజీఎఫ్ ఉషబాల, వనిత కుసుమాంబ క్లబ్ ప్రెసిడెంట్ కేసీజీఎఫ్ గుండ లక్ష్మ, సెక్రెటరీ వీరవెల్లి శ్రీదేవి, ట్రెజరర్ సుష్మిత,గ్రూప్ సభ్యులు రమ్య, పద్మావతి, శ్రీలత, హారిక, హరిత, గౌరులత పాల్గొన్నారు.



## దేవరకొండ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా దుబ్బ చరణ్ నియామకం

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్::దేవరకొండ నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ బలోపేతానికి మరింత కృషి చేస్తానని దేవరకొండ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ దుబ్బ చరణ్ అన్నారు. దేవరకొండ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన దుబ్బ చరణ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను సక్రమంగా సక్రమంగా నిర్వహిస్తానని వారు అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ బలోపేతానికి మరింత కృషి చేస్తానని వారు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కెమెరా హరికృష్ణ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ నాయక్, ఎంపిటిసి మల్లేపల్లి జీవన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## రాయికల్ మండలం లో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

### శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8

మహా శివరాత్రి పురస్కరించుకొని రాయికల్ మండలంలో పట్టణం తోపాటు కిష్టంపేట శివ మార్కండేయ ఆలయం, కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం, అల్లిపూర్ శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి , సారంగాపురం మండలం పెంబట్ల లో శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణాలు ఘనంగా నిర్వహించారు .ఉదయం వేకువ జాము నుంచే పెద్ద సంఖ్యలో ఆలయాలకు భక్తులు పోటెత్తారు.ఆలయములో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివరాత్రి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బిజెపి నాయకురాలు భోగ శ్రావణి స్థానిక నాయకులు సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ :వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవని ఘనంగా నిర్వహించారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోఆర్యవైశ్య అనుబంధ సంఘాల అధ్యక్షుల కార్యదర్శి కోశాధికారి మహిళ మణులను ఘనంగా శాలువా మెమొంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అధికారులు తణుకునూరి విజయ మంచికంటి పద్మ కుంచకురి శిరీష జోన్ చైర్మన్ ఆలంపల్లి పద్మ వామ్ అధ్యక్ష కార్యదర్శుకోశాధికారులు చిదెళ్ల శ్రీదేవి సముద్రాల రేణుక పందిరి జ్యోతి ఆర్యవైశ్య మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శు కోశాధికారులు గార్లపాటి రజిని గోవిందు శైలజ సముద్రాల దివ్య లను ఘనంగా సన్మానించారు అనంతరం దేవాలయంలో మహాశివునికి అభిషేకమ్ సహస్రనామావళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా భిక్షమయ్య కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ లకుమారపు మల్లయ్య ఐపీసీ గోవిందు కొండయ్య ఆర్యవైశ్య సంగం అధ్యక్ష కార్యదర్శు కోశాధికారి వాసా వెంకటేశ్వర్లు గుద్దేటి జంగయ్య కొత్త సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు...



## శివ జాగరణలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8:శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామ నాగాలయంలో శివ జాగరణలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన శివతాండవం ఆకట్టుకుంది. వేలాదిమంది భక్తులు తరలివచ్చి శివ జాగరణలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో రాయికల్ విస్డం హై స్కూల్, గ్రీన్ వుడ్ హై స్కూల్,ఒడ్డెర కాలనీ, కొత్తపేట ప్రాథమిక,హైస్కూల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రమణానంద మహర్షి మహా పీఠాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 8యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి,గ్రామంలోని శివశక్తి శ్రీ రమణానంద మహర్షి మహాపీఠంలోని స్మామివారిని శుక్రవారం రోజున దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించిన భువనగిరిశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్,గౌడ్,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా కసిరెడ్డి జయంత్ రెడ్డి

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ :జిల్లాలో యువజన కాంగ్రెస్ బాలుపేతానికి మరింత కృషి చేస్తానని నూతనంగా నియామకమైన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కసిరెడ్డి జయంత్ రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కసిరెడ్డి జయంత్ రెడ్డి నీ నియమిస్తూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి జయంతి రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు కిన్నర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు ఇచ్చిన బాధ్యతను జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో జిల్లా యువజన కాంగ్రెస్ మరింత కీలక పాత్ర పోషించే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న రెండు స్థానాలను విజయదుందువి మోహించే దిశగా యువజన కాంగ్రెస్ పని చేస్తుందని ఆయన తెలిపారు.



**వార్త యాచారం ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 8 యాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లకు, నర్సులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శుక్రవారం యాచారం మండల అధ్యక్షురాలు ఎంపీపీ కొప్పుసుకన్య బాషా ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది.**



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 8

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భువనగిరినియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.భువనగిరిలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు,ఆలయ ఆవరణలో చిన్నారులు చేసిన నృత్య కళను చూసి చిన్నారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి భారీగా ఆదాయం.. ఈ బిజినెస్ స్టార్ట్ చేస్తే మీకు తిరుగుండదు

ప్రస్తుతం మార్కెట్లో చిప్స్‌కు భారీగా డిమాండ్ ఉంటుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు చిప్స్‌ను ఎంతో ఇష్టపడి తింటున్నారు. కొన్ని బహుళ జాతి కంపెనీలు ప్రకటనలకే కోట్లలో ఖర్చు పెడుతున్నాయి అంటేనే చిప్స్ వ్యాపారం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మనం లోకల్ బ్రాండ్ పేరుతో ఆలు చిప్స్.. తక్కువ పెట్టుబడి భారీగా ఆదాయం.. ఈ బిజినెస్ స్టార్ట్ చేస్తే మీకు తిరుగుండదుప్రస్తుతం యువత ఆలోచనలో మార్పులు వస్తున్నాయి. ఒకప్పటిలా ఉద్యోగం చేశాక వ్యాపారం చేద్దామనుకునే వారి సంఖ్య క్రమంగా తగ్గుతూ, చదువు పూర్తికాగానే వ్యాపారం చేద్దామనుకునే వారి సంఖ్య పెరుగుతోంది. తమతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పిద్దామా ఆసక్తి ఎక్కువుతోంది. ఇందుకోసం రకరకాల మార్గాలను అన్వేషిస్తూ ముందుకుసాగుతున్నారు. అయితే మీరు కూడా వ్యాపారం చేద్దామని ఆలోచనలో ఉన్నారా.? తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే మంచి వ్యాపారం ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం..ప్రస్తుతం మార్కెట్లో చిప్స్‌కు భారీగా డిమాండ్ ఉంటుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు చిప్స్‌ను ఎంతో ఇష్టపడి తింటున్నారు. కొన్ని బహుళ జాతి కంపెనీలు ప్రకటనలకే కోట్లలో ఖర్చు పెడుతున్నాయి అంటేనే చిప్స్ వ్యాపారం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మనం లోకల్ బ్రాండ్ పేరుతో ఆలు చిప్స్ వ్యాపారాన్ని ప్రారంభిస్తే మంచి లాభాన్ని ఆర్జించవచ్చు. తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు ఆర్జించే ఈ వ్యాపారానికి ఎంత పెట్టుబడి అవసరం ఉంటుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..పొటాటో చిప్స్ తయారీకి ముందుగా ఒక మిషన్ అవసరం పడుతుంది. చిప్స్ తయారీ ఆధారంగా ఈ మిషన్ ధర ఆధారపడింది. మార్కెట్లో మ్యానువల్‌గా (చేతులతో) చిప్స్ తయారు చేసే మిషన్ ధర రూ. 1000 నుంచే అందుబాటులో ఉంది. అయితే తక్కువ సమయంలో ఎక్కువ చిప్స్ తయారు చేయాలంటే ఆటోమేటిక్ మిషన్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని ధర రూ. 20 వేల నుంచి ప్రారంభమవుతుంది. దీంతో



అలుగడ్డల తొక్కలను తీసి మిషన్‌లో వేస్తే చాలు మీరు కోరుకున్న విధంగా చిప్స్ బయటకు వస్తాయి.ఇక చిప్స్ తయారీకి ప్రత్యేంగా స్థలం అవసరం లేదు. ఇంట్లోనే ఒక గదిలో ఏర్పాటు చేసుకోవచ్చు. కరెంటర్ కూడా పెద్దగా ఖర్చువదు. ఇక చిప్స్‌లో కలిపే మసాలా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ మసాలతోనే చిప్స్‌కు రుచి వస్తుంది. ఆ తర్వాత ఆకర్షణీయమైన ప్యాకింగ్ చేసి చిప్స్‌ను విక్రయించుకోవచ్చు. ఇందుకోసం ప్యాకింగ్ మిషన్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. స్థానికంగా ఉండే చిన్న చిన్న దుకాణాలకు నేరుగా వెళ్లి మీ ప్రొడక్ట్‌ను ప్రమోట్ చేసుకోవాల్సి ఉంటుంది. మీరు మార్కెట్ చేసుకున్న ఆధారంగా నెలకు తక్కువలో తక్కువగా రూ. 30 వేల వరకు సంపాదించొచ్చు.మరిన్ని బిజినెస్ వార్తల కోసం క్లిక్ చేయండి..

# 93 ఏళ్ల వయసులో ఐదో పెళ్లికి రెడీ అయిన ప్రముఖ వ్యాపారవేత్త.. 67 ఏళ్ల ప్రియురాలితో త్వరలో పెళ్లి

ప్రముఖ ఆస్ట్రేలియన్-అమెరికన్ బిలియనీర్, దిగ్గజ వ్యాపారవేత్త రూపర్ట్ మర్డోక్ మరోమారు వార్తల్లో నిలిచారు. 93 ఏళ్ల వయసులో మళ్లీ పెళ్లికి రెడి అయిపోయారు. ఇటీవల తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్ మెంట్ చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఆయన ఐదో పెళ్లి చేసుకోబోతున్నట్లు అమెరికా స్థానిక మీడియా సంస్థలు వెల్లించాయి. ఈ జంట వచ్చే జూన్‌లో కాలిఫోర్నియాలోని మర్డోక్ ఎస్టేట్‌లో వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. పెళ్లి పనులు కూడా మొదలు పెట్టారని, ఆహ్వానాలు కూడా పంపించినట్లు తెలుస్తోంది.్., మార్చి 8: ప్రముఖ ఆస్ట్రేలియన్-అమెరికన్ బిలియనీర్, దిగ్గజ వ్యాపారవేత్త రూపర్ట్ మర్డోక్ మరోమారు వార్తల్లో నిలిచారు. 93 ఏళ్ల వయసులో మళ్లీ పెళ్లికి రెడి అయిపోయారు. ఇటీవల తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్ మెంట్ చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఆయన ఐదో పెళ్లి చేసుకోబోతున్నట్లు అమెరికా స్థానిక మీడియా సంస్థలు వెల్లించాయి. ఈ జంట వచ్చే జూన్‌లో కాలిఫోర్నియాలోని మర్డోక్ ఎస్టేట్‌లో వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. పెళ్లి పనులు కూడా మొదలు పెట్టారని, ఆహ్వానాలు కూడా పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నాగులు పెళ్లిళ్లు చేసుకున్న ఈ బిలియనీర్ ఐదో పెళ్లికి సిద్ధం అయ్యారు. ఎలీనా జుకోవాతో ఆరోసారి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. గతేడాది ఆన్ లెస్లీ స్మిత్‌తో ఎంగేజ్‌మెంట్ జరిగింది. అయితే నెల వ్యవధిలోనే ఆ బంధానికి ముగింపు పలికారు. ఆ తర్వాత తన మాజీ భార్యల్లో ఒకరైన విన్‌డీ డెంగ్ ఇచ్చిన ఓ పార్టీలో మర్డోక్‌కు జుకోవా పరిచయమైంది. వీరి పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్న ఈ జంట త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. రష్యాకు చెందిన ఎలీనా జుకోవా అమెరికాకు వలస వచ్చారు. ఇది ఆమెకు రెండో పెళ్లి. గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్‌తో వివాహం జరగగా.. వ్యక్తిగత కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారు. వీరికి ఓ కుమార్తె దాషా కూడా ఉంది. దాషా రష్యన్ ఓలిగార్క్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు.ఇక మర్డోక్ విషయానికొస్తే.. ఇప్పటికే ఆయన నలుగురిని పెళ్లి చేసుకురి వారితో తెగదెంపులు చేసుకున్నారు. ఆయన మొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్‌ను వివాహం చేసుకున్నారు. 1960లో విడిపోయారు. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్, చైనా వ్యాపారవేత్త విన్‌డీ డెంగ్, అమెరికా మోడల్ జెర్రీ హాల్‌తో



వివాహాలే, విడాకులు చకచకా అయిపోయాయి. నాలుగో భార్య జెర్రీ హాల్‌తో విడిపోయిన 7 నెలలు పూర్తికాకముందే ఆయన లెస్లీతో నిశ్చితార్థం చేసుకుని అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. వీరి నిశ్చితార్థం జరిగిన వారాల వ్యవధిలోనే విడిపోయారు. రెండో భార్యతో విడిపోయిన సందర్భంలో ఆయన ఏకంగా 1.7 బిలియన్ డాలర్లు భరణంగా చెల్లించారు. ఇది అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నలిచిపోయింది.రూపర్ట్ మర్డోక్ 1950ల్లో న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ అనే వార్తా పత్రికలను స్థాపించడం ద్వారా మీడియా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత న్యూయార్క్ పోస్ట్, వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్స్‌ను కొనుగోలు చేశారు. 1996లో ఫాక్స్ న్యూస్‌ను, 2013లో న్యూస్‌కార్ప్‌ను స్థాపించారు. 2011లో వెలుగులోకి వచ్చిన ఫోన్ హ్యాకింగ్ కుంభకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూతపడింది. గతేడాది సెప్టెంబరులో కుమారులకు వ్యాపార బాధ్యతలు అప్పిగించిన మర్డోక్.. ప్రస్తుతం ఆ సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

# ఉద్యోగం మారితే పీఎఫ్ ఖాతా ట్రాన్స్‌ఫర్ ఎలా? మీ సొమ్ము కొత్త ఖాతాకు చేరడానికి పట్టే సమయం ఎంతంటే

గత పీఎఫ్ ఖాతా నుంచి ప్రస్తుత ఖాతా సొమ్మును బదిలీ చేయడం ప్రతి ఉద్యోగికి చికాకు తెప్పిస్తుంది. ఈపీఎఫ్ ఖాతా అనేది ఉద్యోగి పొదుపులో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఖాతాల మధ్య నిధుల బదిలీకి ఎంత సమయం పడుతుంది? అనే విషయాన్ని ఉద్యోగులు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఈపీఎఫ్ అనేది ప్రభుత్వ నియంత్రిత పదవీ విరమణ ప్రయోజనాల పథకం. ఇక్కడ ఉద్యోగి, యజమాని ఇద్దరూ ప్రతి నెలా ఉద్యోగి ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో కొంత శాతాన్ని అందజేస్తారు. ఇటీవల కాలంలో పెరిగిన అవకాశాల నేపథ్యంలో ప్రైవేట్ ఉద్యోగాలు చేసే వారికి ఉద్యోగం మార్పు అనేది సర్వ సాధారణ విషయంగా మారింది. అయితే ఉద్యోగాలు మారే ఉద్యోగులకు సంబంధించిన ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ప్రధాన ఆందోళనల్లో ఒకటిగా ఉంది. గత పీఎఫ్ ఖాతా నుంచి ప్రస్తుత ఖాతా సొమ్మును బదిలీ చేయడం ప్రతి ఉద్యోగికి చికాకు తెప్పిస్తుంది. ఈపీఎఫ్ ఖాతా అనేది ఉద్యోగి పొదుపులో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఖాతాల మధ్య నిధుల బదిలీకి ఎంత సమయం పడుతుంది? అనే విషయాన్ని ఉద్యోగులు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఈపీఎఫ్ అనేది ప్రభుత్వ నియంత్రిత పదవీ విరమణ ప్రయోజనాల పథకం. ఇక్కడ ఉద్యోగి, యజమాని ఇద్దరూ ప్రతి నెలా ఉద్యోగి ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో కొంత శాతాన్ని అందజేస్తారు. ఉద్యోగం మారిన సందర్భంలో ఈ కార్పస్‌ను కొత్త యజమానికి బదిలీ చేయవచ్చు. ఇది పదవీ విరమణ పొదుపు ఖాతాకు సంబంధించిన కొనసాగింపును నిర్ధారిస్తుంది. కాబట్టి ఈపీఎఫ్ ఖాతా బదిలీ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ప్రస్తుతం యూఏఎన్ కింద పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు బదిలీ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది 5 సంవత్సరాల పాటు ఒకే ఖాతాను కొనసాగించడానికి చక్రవడ్డీతో పాటు పన్ను మినహాయింపులు వంటి బహుళ ప్రయోజనాలను అందిస్తుంది. ఉద్యోగి ఐదు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ యాక్టివ్ మెంబర్‌గా ఉంటే ఉపసంహరణపై పన్ను ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి. కాబట్టి పీఎఫ్ ఖాతాను ఒక యజమాని నుంచి మరొకరికి బదిలీ చేయడం మంచిది. ఇలా చేస్తే ఖాతాను నిర్వహించడంతో పాటు ఉపసంహరణ చాలా సులభం. బదిలీల కోసం మీరు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ)కు సంబంధించిన మెంబర్ ఈ-సేవా పోర్టల్ ద్వారా మీ పాత/మునుపటి యజమానికి సంబంధించిన పీఎఫ్ ఖాతాను మీ ప్రస్తుత యజమానికు సంబంధించిన పీఎఫ్ ఖాతాకు బదిలీ చేయడానికి ఆన్‌లైన్ అభ్యర్థనను సమర్పించవచ్చు. పీఎఫ్ ఖాతా బదిలీ ఇలామీ ఆధారాలను ఉపయోగించి యూనిఫైడ్ పోర్టల్‌కు లాగిన్ అవ్వాలి. యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఉపయోగించి లాగిన్




ప్రక్రియను పూర్తి చేయాలి. లాగిన్ అయిన తర్వాత, ఆన్‌లైన్ సర్వీసెస్ కింద 'ఒక సభ్యుడు %--% ఒక ఈపీఎఫ్ ఖాతా (బదిలీ అభ్యర్థన)'పై క్లిక్ చేయాలి.ప్రస్తుత ఉపాధి కోసం వ్యక్తిగత సమాచారం, పీఎఫ్ ఖాతాను ధ్రువీకరించాలి. అనంతరం 'వివరాలను పొందండి'పై క్లిక్ చేయడం ద్వారా మునుపటి ఉద్యోగానికి సంబంధించిన పీఎఫ్ ఖాతా వివరాలు కనిపిస్తాయి.అధీకృత సంతకం హోల్డింగ్ డీఎస్‌సీ లభ్యత ఆధారంగా క్లెయిమ్ ఫారమ్‌ను ధ్రువీకరించడానికి మీ మునుపటి యజమాని లేదా ప్రస్తుత యజమానిని ఎంచుకునే అవకాశం మీకు ఉంటుంది. యజమానులలో ఎవరినైనా ఎంచుకుని, సభ్యుల ఐడీ/ యూఏఎన్‌ను అందించాలి. అనంతరం యూఏఎన్ నమోదిత మొబైల్ నంబర్‌కు ఓటీపీను స్వీకరించడానికి ఓటీపీను పొందండిపై క్లిక్ చేసి, ఓటీపీని నమోదు చేసి సమర్పించుపై క్లిక్ చేయాలి. అనందరం ట్రాకింగ్ ఐడీ, పీఎఫ్ ఖాతా వివరాలను చూడవచ్చు. 'ఫారం 13' ప్రింటవుట్ తీసుకొని సంతకం చేయాలి. ఈ ఫారమ్‌ను పొందిన 10 రోజులలోపు యజమానికి సమర్పించాలి.మీ మునుపటి యజమాని క్లెయిమ్‌ను సమీక్షించి ఆమోదిస్తారు. పీఎఫ్ ఖాతాల ఆమోదం, బదిలీ కోసం దానిని ఈపీఎఫ్ఓకి ఫార్వార్డ్ చేస్తారు. మీ యజమాని, ఈపీఎఫ్ఓ ??బదిలీ దావాను ఆమోదించినప్పుడు మీకు ఎస్ఎంఎస్ వస్తుంది. మీ యజమాని అభ్యర్థనను ఆమోదించిన తర్వాత విలీన ప్రక్రియ ప్రారంభం అవుతుంది. సాధారణంగా ప్రక్రియ 3 నుంచి 6 వారాల్లో పూర్తవుతుంది. మొత్తం మీద డిజిటల్ ఛానెల్‌ల ఆగమనంతో పరివర్తన ప్రక్రియ సులభంగా అవుతుంది. అయితే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూసేందుకు మొత్తం ప్రక్రియపై నిఘా ఉంచాలి. మీ ఈపీఎఫ్ స్టేట్‌మెంట్‌ను క్రమం తప్పకుండా సరిదిద్దడం, దాని కచ్చితత్వం గురించి తెలుసుకోవడంతో చివరి నిమిషంలో అవాంతరాలను నివారించడం ఎల్లప్పుడూ మంచిది.

# ఆ బైక్స్‌కు ఆ'ధర'ణ అందుకే.. మార్కెట్‌లో టాప్ లేపుతున్న బడ్జెట్ బైక్స్ ఇవే

కుటుంబంతో సహా బయటకు వెళ్లాలన్నా, ప్రతి రోజూ ఆఫీస్‌కు వెళ్లాలన్నా బైక్ అనేది తప్పనిసరైంది. అయితే పెరిగిన ఖర్చుల నేపథ్యంలో నిర్వహణ వ్యయం తక్కువ ఉండే బడ్జెట్ బైక్స్‌ను అందరూ ఇష్టపడుతున్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అన్ని కంపెనీ బడ్జెట్ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న టాప్ బడ్జెట్ బైక్స్ వాటి ఫీచర్స్ గురించి తెలుసుకుందాం.భారతదేశంలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే పెరిగిన ఖర్చులతో వారు కుటుంబ పోషణకు ఇబ్బందిపడకూడదనే ప్రతి రూపాయి పొదుపు వాడతారు. ఇటీవల కాలంలో ప్రతి ఇంటికి బైక్ తప్పనిసరైంది. ముఖ్యంగా కుటుంబంతో సహా బయటకు వెళ్లాలన్నా, ప్రతి రోజూ ఆఫీస్‌కు వెళ్లాలన్నా బైక్ అనేది తప్పనిసరైంది. అయితే పెరిగిన ఖర్చుల నేపథ్యంలో నిర్వహణ వ్యయం తక్కువ ఉండే బడ్జెట్ బైక్స్‌ను అందరూ ఇష్టపడుతున్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అన్ని కంపెనీ బడ్జెట్ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న టాప్ బడ్జెట్ బైక్స్ వాటి ఫీచర్స్ గురించి తెలుసుకుందాం.ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ మోటార్‌సైకిళ్లు భారతదేశంలోని శ్రామిక మధ్యతరగతికి వెన్నెముకగా



మిగిలిపోయాయి ముఖ్యంగా 100-110 సీసీ మోటార్‌సైకిల్ సెగ్మెంట్ దాదాపు అన్ని బ్రాండ్‌ల నుండి ఆఫర్‌లతో వస్తుంది. లివో, హోండా సీడీ 110 డ్రీమ్, టీవీఎస్ రేడియన్, హీరో స్ప్లెండర్ ప్లస్ బైక్స్ అధిక ప్రజాదరణ పొందాయి.



## చింతపల్లి మండలంలో శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

చింతపల్లి, వార్తమిర్రర్ మార్చి 8 మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 4 గంటల నుండి చింతపల్లి మండలంలోని పలు గ్రామాలలో కొలువై ఉన్న శైవ క్షేత్రాలలో భక్తులు కిటకిటలాడి శివుడికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం, సాయిబాబా మందిరంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శివలింగం, నెల్వల పల్లిలోని శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయం, తీదేడు లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, కురంపల్లిలో శివాలయం, కురుమేడలో శివాలయం, పీకే మల్లెపల్లిలో శివాలయం, గోడకొండలో భక్త మార్కండేయ దేవాలయం, శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో ఉదయం నుండి అభిషేకాలు నిర్వహించి దైవదర్శనాలు చేసుకున్నారు. ఉదయం నుండి మహిళలు, శివ భక్తులు, ఉపవాస దీక్షలు చేపట్టి సాయంకాలం ఉపవాస దీక్షలు విడిచారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పలు దేవాలయాలలో ఆయా దేవాలయాలు కమిటీ నిర్వాహకులు భక్తులకు పలు సౌకర్యాలను సమకూర్చారు. అదేవిధంగా రాత్రి తొమ్మిది గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. అదేవిధంగా జాగరణ సందర్భంగా పలు దేవాలయాల్లో భక్తుల కోసం సాంస్కృతిక, భజనలు, శివ పార్వతుల పురాణ కథల,కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఉపవాస దీక్షల సందర్భంగా మార్కెట్లో పండ్ల ధరలు, పూల ధరలు మండిపోయాయి.



## దేవరకొండలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

దేవరకొండ మార్చి 8 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రోత్సహించుకొని పట్టణంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పట్టణంలోని నందీశ్వర్ నగర్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు తెల్లవారుజామునుండే శివలింగానికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. దేవరకొండ జిల్లాలోని శివాలయం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో హోమాలు,యజ్ఞలు, నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆయా దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా కొన్ని దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు...



## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి సతీష్ గౌడ్

దేవరకొండ మార్చి 08 వార్తా మిర్రర్:యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి సతీష్ గౌడ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నియామక పత్రాన్ని అందించారు, సతీష్ గౌడ్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా అని అన్నారు, నా నియమానికి సహకరించిన, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నలగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్,దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగరాజు నాయక్, ఎరుకల అశోక్ గౌడ్, సుజిత్ యాదవ్, సాయి సుబ్బు, పబ్బు వెంకటేష్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది దేవరకొండ శాసనసభ్యులు నేనవత్ బాలు నాయక్

చందంపేట మార్చి 08 వార్త మిర్రర్ మహా శివునిఅనుగ్రహం పొందాలి అని దేవరకొండ శాసనసభ్యులునేనవత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం నాడు చందంపేట మండలం బొల్లారం పట్టి గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. కంబాలపల్లి గ్రామంలో సిసి రోడ్డు నూతన గ్రామపంచాయతీ భవనం పలే దవాఖాన నూతన భవనం ప్రారంభించారు పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనచేశారు. అనంతరంకంబాలపల్లి, దేవర్ చర్ల శివాలయలలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి చందు నాయక్ జడ్పిటిసి బుజ్జి లచ్చి రామ్ నాయక్ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడితే దేవేందర్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ ముత్యాల రవి ముత్యాల చంద్రశేఖర్ బిక్కు నాయక్ కేతావత్ హేమ్లా నాయక్ మల్లేష్ పుల్లయ్య శ్రీను వెంకటయ్య బధ్యానాయక్ రాములు వెంకన్న అంజి ఆంజనేయులు హరికృష్ణ సాయి రమేష్ హనుమా నాయక్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.